THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 | సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. | Regd. No. H. 92

సంపుటి: 19 సంచిక: 18 ** హైదరాబాద్, గురువారం 20-1-1966, ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిప్రతి	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

చిన్నతరహా పరిశ్రమలకు లోహముల కేటాయింపు

న్యూఢిల్లీ, జనవరి 19

ఈసంవత్సరం మొదటి నాల్గు నెలలకై చిన్నతరహా పరిశ్రమలకై 8812 టన్నుల వివిధ లోహములను కేంద్రప్రభుత్వము విడుదల చేసింది. పరిశ్రమలు సరఫరా మరాష్ట్రాంగములోని చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కమిషనర్ ఈలోహములను ఆయారాష్ట్రాలకు అలాట్ చేస్తారు. ఇందులో రాగి 1718టన్నులు, తుత్తునాగము 1607 టన్నులు, సీసము 888 టన్నులు, టిన్ను 166 టన్నులుకలదు.

జనవరి24న నూతన కేంద్ర మంత్రిమండలి నిర్ణయావకాశం

186 ఓట్ల మెజారిటితో శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నిక

తాము నెహ్రూ, లాల్ బహదూర్‌ల విధానాలనే పాటిస్తామని ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 19

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకత్వానికి, భారత దేశానికి నాయకత్వంవహించే ప్రధానిపదవికి శ్రీమతి ఇందిరా గాంధి నేడు ఎన్నికయ్యారు. శ్రీమతి గాంధికి 355 ఓట్లు, ఏరి ప్రత్యర్థి దేశాయికి 169 ఓట్లు వచ్చాయి.

శ్రీమతిగాంధి మంత్రివర్గం జనవరి 4న ప్రమాణ స్వీకారం చేస్తుంది. ఒకరోజుముందుగా మంత్రిమండలి సభ్యుల పేర్లు ప్రకటించవచ్చని తలచబడుతున్నది.

ఈ నాయకత్వ ఎన్నిక అనంతరం ప్రధాని పండా రాష్ట్రపతి భవనానికివెళ్ళి శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నిక వార్తను తెలిపి తమ మంత్రిమండలి రాజీనామాను రాష్ట్రపతికి అందజేశారు. శ్రీ నందా రాష్ట్రపతివద్దకు శ్రీ సత్యనారాయణ సిన్హాను వెంట నిడుకొని వెళ్ళారు.

రాష్ట్రపతి శ్రీమతిగాంధి కొత్త మంత్రివర్గాన్ని ఏర్పరచేవరకు ప్రస్తుత మంత్రివర్గాన్ని కొనసాగించవలసినదిగా శ్రీ నందాను కోరారు. నేడు కాంగ్రెసుపార్టీ నాయకురాలుగా ఎన్నికయిన శ్రీమతి ఇందిరాగాంధి రాష్ట్రపతిని ఈనాయంత్రం రాత్రి గంటలకు కలసినది. రాష్ట్రపతి నూతన మంత్రివర్గాన్ని ఏర్పరచవలసినదిగా శ్రీమతి గాంధిని అహ్వానించారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ నాయకురాలిగా ఎన్నికయినందర్భగా పలువురు అందచేసిన అభినందనలకు శ్రీమతి గాంధి కృతజ్ఞతలు తెలిపారు. మనం పెక్కు ఇబ్బందులలో ఉన్నామని మన దేశం ఉన్నతమైనదనిమహాత్మాగాంధి, నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి తూచిన ఉదాత్తమైనమార్గాన్ని అనుసరించాలన్నారు. తమను లాల్ బహదూర్ శాస్త్రి పండిత్‌జీ రాజకీయాలలోకి తీసుకొనివచ్చారన్నారు- శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి శాంతి కొరకై తమ ప్రాణాల అర్పించారు. అట్టి శాంతికే లక్ష్యంగాఉంచుకొని దేశాన్ని సుదృఢంగాచేసుకొని మన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనాలి.

శ్రీమతిగాంధి తమను ఎల్లప్పుడూ దేశసేవికగా భావించుకొనుచు తమ తండ్రిగూడా తమను ప్రథమ దేశ సేవకునిగా తలచినవారన్నారు.

"గొప్ప సాంప్రదాయాలు వారసత్వంగల గొప్పదేశం మనది- నలుగురు పెక్కుఇబ్బందులలో ఉన్నామని మన దేశం ఉన్నతమైనదనిమహాత్మాగాంధి, నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి తూచిన ఉదాత్తమైనమార్గాన్ని అనుసరించాలన్నారు. తమను లాల్ బహదూర్ శాస్త్రి పండిత్‌జీ రాజకీయాలలోకి తీసుకొనివచ్చారన్నారు- శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి శాంతి కొరకై తమ ప్రాణాల అర్పించారు. అట్టి శాంతికే లక్ష్యంగాఉంచుకొని దేశాన్ని సుదృఢంగాచేసుకొని మన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనాలి.

శ్రీమతిగాంధి తమను ఎల్లప్పుడూ దేశసేవికగా భావించుకొనుచు తమ తండ్రిగూడా తమను ప్రథమ దేశ సేవకునిగా తలచినవారన్నారు.

"గొప్ప సాంప్రదాయాలు వారసత్వంగల గొప్పదేశం మనది- నలుగురు పెక్కుఇబ్బందులలో ఉన్నామని మన దేశం ఉన్నతమైనదనిమహాత్మాగాంధి, నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి తూచిన ఉదాత్తమైనమార్గాన్ని అనుసరించాలన్నారు. తమను లాల్ బహదూర్ శాస్త్రి పండిత్‌జీ రాజకీయాలలోకి తీసుకొనివచ్చారన్నారు- శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి శాంతి కొరకై తమ ప్రాణాల అర్పించారు. అట్టి శాంతికే లక్ష్యంగాఉంచుకొని దేశాన్ని సుదృఢంగాచేసుకొని మన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనాలి.

శ్రీమతిగాంధి మంత్రివర్గాన్ని ఏర్పరచేవరకు ప్రస్తుత మంత్రివర్గాన్ని కొనసాగించవలసినదిగా శ్రీ నందాను కోరారు. నేడు కాంగ్రెసుపార్టీ నాయకురాలుగా ఎన్నికయిన శ్రీమతి ఇందిరాగాంధి రాష్ట్రపతిని ఈనాయంత్రం రాత్రి గంటలకు కలసినది. రాష్ట్రపతి నూతన మంత్రివర్గాన్ని ఏర్పరచవలసినదిగా శ్రీమతి గాంధిని అహ్వానించారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ నాయకురాలిగా ఎన్నికయినందర్భగా పలువురు అందచేసిన అభినందనలకు శ్రీమతి గాంధి కృతజ్ఞతలు తెలిపారు. మనం పెక్కుఇబ్బందులలో ఉన్నామని మన దేశం ఉన్నతమైనదనిమహాత్మాగాంధి, నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి తూచిన ఉదాత్తమైనమార్గాన్ని అనుసరించాలన్నారు. తమను లాల్ బహదూర్ శాస్త్రి పండిత్‌జీ రాజకీయాలలోకి తీసుకొనివచ్చారన్నారు- శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి శాంతి కొరకై తమ ప్రాణాల అర్పించారు. అట్టి శాంతికే లక్ష్యంగాఉంచుకొని దేశాన్ని సుదృఢంగాచేసుకొని మన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనాలి.

శ్రీమతిగాంధి తమను ఎల్లప్పుడూ దేశసేవికగా భావించుకొనుచు తమ తండ్రిగూడా తమను ప్రథమ దేశ సేవకునిగా తలచినవారన్నారు.

"గొప్ప సాంప్రదాయాలు వారసత్వంగల గొప్పదేశం మనది- నలుగురు

కాంటెక్ చేయండి కొరకు

ప్రభాత్ ఇండస్ట్రియల్ వర్క్స్, జడ్‌గావ్ (మహారాష్ట్ర)

భారత ప్రభుత్వం

ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ

దిగువ నుదాహరించిన పదార్థముల సరఫరాకై చీఫ్ డైరెక్టర్ ఆఫ్ పర్చేజ్, ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖ, ఆహార, అగ్రికల్చరేట్ ఆర్గనైజేషన్ కమిషనరేట్, న్యూఢిల్లీ-1 వారు టెండర్లు కోరుచున్నారు.

1. టెండర్ నోటీస్ నెం. 24-7-66 తేదీ: 7-2-66 ఎ.ఎస్.సి స్పెసిఫికేషన్ నెంబర్లు: 43, 44, 46, 47, 118 126, 126 కు భాయపరచిన 2023 మెట్రిక్ టన్నుల పప్పు ధాన్యం (పోల్ మరియు విడిగా).

2. టెండర్ నోటీస్ నెం: 24-8-66 పి. యు. ఆర్. III తేదీ: 8-2-66 ఎ. ఎస్. సి. స్పెసిఫికేషన్ నెం. 45 కు భాయపరచిన 1980 మెట్రిక్ టన్నుల దాల్చిన.

3. టెండర్ నోటీసు నెం: 24-9-66 పి. యు. ఆర్. III తేదీ: 9-2-66 ఎ. ఎస్. సి. స్పెసిఫికేషన్ నెం: 27 కు భాయపరచిన 4000 మెట్రిక్ టన్నుల తేనా పోల్.

టెండర్ ఫారం నెట్టుకు ఖరీదు రు. 10/- నగదు లేక మణియార్డరు ద్వారా చెల్లించవచ్చును.

1, 2 అంశములకు స్టోర్స్ తెలియకే 15-2-66 కు పూర్తి చేయవలెను. మరియు 3 అంశమును రెండు పర్యాయములలో అనగా 2000 మెట్రిక్ టన్నులు 15-3-66కు మరియు 2000 టన్నులు 15-4-66 కు పూర్తి చేయవలెను. ఇతర వివరములకు 19-1-66 ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

DA-27(256)/65

తాష్కెంట్ ప్రకటన ముఖ్యమైన అంతర్జాతీయ ఒప్పందం

సంయుక్త ప్రకటనలో రష్యా, మంగోలియా నాయకుల ప్రశంస

మాస్కో, జనవరి 18

తాష్కెంట్ ఒప్పందం ముఖ్యమైన అంతర్జాతీయ ఒప్పందమని రష్యా, మంగోలియా దేశాల నాయకులు ప్రస్తుతించారు.

వీరు చేసిన సంయుక్త ప్రకటనను సోవియట్ వార్తా సంస్థ విడుదల చేసింది. తాష్కెంట్ ఒప్పందం ఉభయ దేశాలమధ్య సంబంధాలను మెరుగు పరచగలదన్న విశ్వాసాన్ని రష్యా, మంగోలియా నాయకులు ప్రకటించారు.

రష్యా మంగోలియా మధ్య మిత్రత్వ సహకార సంధి జరిగినతర్వాత ఈ సంయుక్త ప్రకటన వెలువడింది.

వియత్నాంలో అమెరికా దురాక్రమణను ఈ ప్రకటనలో ఖండించారు. పాకిస్తాన్ దురాక్రమణ వెదుర్కొంటున్న వియత్నాం ప్రజలకు సహాయం చేయుటకు తమ సంసిద్ధతను తెలిపారు.

అగ్నేయ ఆసియాలో దురాక్రమణను నిరసింపచేయుటకు అమెరికా ప్రయత్నిస్తున్నదని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రపంచదేశాల కమ్యూనిస్టు పార్టీల సమావేశం జరగాలన్న అభిప్రాయాన్ని ఉభయదేశాల నాయకులూ వెల్లడించారు. సమష్టి సమస్యల చర్చలకు వీలుగా వివిధదేశాల పార్టీ లకుమధ్య తరచూ సమావేశాలు జరగటం అవసరమని కూడాతమ ప్రకటనలో పేర్కొనుట జరిగింది.

లాహోర్‌లో 7 గురి అరెస్టు

లాహోర్, జనవరి 19

బహిరంగసభలు, ప్రదర్శనలు జరుపరాదని జారీఅయిన నిషేధపు టుత్తర్వుల్ని ఉల్లంఘించిన నేరానికి నిన్న సాయంత్రం లాహోర్‌లో ఏడుగురిని అరెస్టుచేశారు. వారిలో పాకిస్తాన్ జాతీయఅసెంబ్లీ సభ్యుడుకూడా ఒకరున్నాడు.

తాష్కెంట్ ఒప్పందానికి విరుద్ధముగా గతవారములో విద్యార్థుల సంఘర్షణలకు దిగిన అనంతరం పశ్చిమ పాకిస్తాన్‌లో నిషేధాజ్ఞలు జారీ అయ్యాయి. నిన్న అరెస్టయినవారు, అధికంగా విద్యార్థులేనట.

ప్రతిపక్షాలవారు తాష్కెంట్ ఒప్పందానికి విరుద్ధంగా బహిరంగ సభ జరుపరాదనికి ప్రభుత్వం ఆజ్ఞ ఇవ్వనందున వారు నిషేధాజ్ఞల్ని ఉల్లంఘించక తమలో అరెస్టులు జరిగాయి.

ఆంధ్ర విశ్వావసు సం॥
పుష్య కృష్ణ చతుర్దశి
రా 7-1 పూర్వాషాఢ రా 11-0
ఉప 7-5 మొ: 8-51 వరకు
(శాలివాహనశకము:30-10-1887)
20-1-1966 గురువారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

20 జనవరి 1966 గురువారం

కమ్యూనిస్టు చైనా కొత్త కుతంత్రాలు

—(o)—

గడచిన ఒకటి రెండు సంవత్సరాల కాలములో కమ్యూనిస్టు చైనా పాలకుల విధానాలు తీవ్రమైన పరాజయాన్ని యెదుర్కొన్నవనుటలో యిక యిప్పుడు యెవరికి గూడ సందేహాలు లేవు. కమ్యూనిస్టు చైనా పాలకుల కుట్రలను, వారి వ్యవహారాలను జాగ్రత్తగా గమనించుచున్న అంతర్జాతీయ పరిశీలకులు కమ్యూనిస్టు చైనా విధానాల వైఫల్యాన్ని గూర్చి యేకగ్రీవమైన అభిప్రాయాలను వెల్లడించినారు. ఆసియా, ఆఫ్రికా, యూరప్, లాటిన్ అమెరికాలలోని వివిధ ప్రాంతాలయందు గడచిన ఒకటి రెండు సంవత్సరాలలో తమ విధానాలు నూటికి నూరు పాళ్ళు విఫలమయిన కారణాన తమ కుతంత్రాల పునఃపరిశీలన కొరకు పెకింగ్‌లో ఉన్న తన స్థాయి మంతనాలు ప్రారంభమయినవని, ఈ మంతనాలలో పాల్గొనడానికి అసాధారణముగా అన్ని దేశాలలోని కమ్యూనిస్టు చైనా రాయబారులు గూడ వెళ్ళినారని, యీ సంప్రదింపుల తరువాత కొత్త కుట్రలతో కమ్యూనిస్టు చైనా అంతర్జాతీయ రంగములో అడుగు పెట్టగలదని యింతకుముందు మేము అభిప్రాయపడినాము.

రెండు రోజుల క్రిందట కమ్యూనిస్టు చైనా వైఫల్యాన్ని గురించి, కొత్త కుట్రలను గురించి బ్రిటన్ అధికార వర్గాలు ప్రకటించిన విషయాలను గమనించినప్పుడు యింతకుముందు మేము వెల్లడించిన అభిప్రాయము సరియైనదని తోచుచున్నది. 1965 వ సంవత్సరములో ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలయందు స్వయముగా పర్యటనలు జరిపి కమ్యూనిస్టు చైనా ప్రధాని ప్రదర్శించిన దౌత్యసంబంధమైన కపట నాటకాలు పూర్తిగా భగ్నమయినవని బ్రిటన్ అధికార వర్గాల అభిప్రాయము; యిందులో యెంతమాత్రము అనుమానము లేదు. బ్రిటన్ అధికారవర్గాలు నిదర్శన పూర్వకముగా వివరించినట్లు ఒక్క ఆఫ్రికాలోనే, యెక్కడయితే పరిస్థితులు విప్లవముకొరకు పరిపక్వమయినవని చౌ ఎన్ లై ప్రకటించినాడో, మూడు దేశాలుచైనాతో సంబంధాలను తెంచివేసుకొన్నవి; సంయుక్త అరబ్ రిపబ్లిక్ చైనా రాయబారిని బహిష్కరించివేసినది.

మనకు సమీపముగా మన ఉత్తర సరిహద్దుల మీదను, ఆగ్నేయాసియాలో ఇండోనేషియాలోను కమ్యూనిస్టు చైనా పాలకులకు జరిగిన భంగపాటు గురించి ప్రత్యేకముగా చెప్పవలసిన పనిలేదు. గడచిన సంవత్సరములోనే, ఆసియా — ఆఫ్రికా రాజ్యాల సమావేశాన్ని తమ ప్రయోజనాలకొరకు వాడుకొనడానికి, ఐక్యరాజ్య సమితికి వ్యతిరేకముగా మరొక పోటీ సంస్థను స్థాపించడానికి కమ్యూనిస్టు చైనా నియంతలు జరిపిన తీవ్ర ప్రయత్నాలు నిష్ఫలమైపోయినవి. మొత్తానికి, కమ్యూనిస్టు చైనా పుటలు ఘోరముగా భగ్నము కావడమేగాక కమ్యూనిస్టు చైనా పాలకులను గురించి కొన్ని స్వతంత్రదేశాలకున్న భ్రమలు గూడ గడచిన యీ సంవత్సర కాలములో మబ్బులవలె విచ్చుకపోయినవి. అయితే, బ్రిటన్ అధికార వర్గాలు అభిప్రాయపడినట్లు, బ్రిటన్ నిరాయుధీకరణమంత్రి బహిరంగముగానే రెండురోజుల క్రింద ప్రకటించినట్లు కమ్యూనిస్టు చైనా నుండి అంతర్జాతీయ శాంతికి తీవ్రమయిన ప్రమాదము యెదురగుచున్నదని; వివిధ దేశాలలో కుట్రలు జరిపి, విధ్వంసక చర్యలు, హింసాత్మక కృత్యాలు కొనసాగించడానికి కమ్యూనిస్టు చైనా కొత్త ముసుగుతో, కొత్త విధానాలతో రంగము మీదికి రాగలదు; కమ్యూనిస్టు చైనా నూతన అవతారాన్ని జాగ్రత్తగా గమనించవలసి యుండును.

....

నేడే రాబర్టు మెంజీస్ రాజీనామా

నూతన ప్రధానిగా హెరాల్డు హోల్టు నియామకం సాధ్యం

కానబెరా, జన 19

ఆస్ట్రేలియా ప్రధాని రాబర్టు మెంజీస్ రేపు రాజీనామా చేస్తున్నాడు.

నేడా విషయాన్ని ఆయన ఫెడరల్ మంత్రి వర్గ సమావేశంలో వెల్లడించినట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది. అధికారికంగా రాజీనామా పత్రం గవర్నర్ జనరల్ లార్డ్ కేసీ సమర్పించబడుతుంది.

రాబర్టు మెంజీస్ స్థానే ప్రధానిత్వం స్వీకరించగల హెరాల్డ్‌హోల్టు వచ్చే మంగళవారం వరకు ప్రధాని స్వీకారం చేయడని అంటున్నారు. రేపు మెంజీస్ రాజీనామా చేసినప్పటికీ హోల్టు తన మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసుకొనే వరకూ అధికారంలో ఉంటాడట.

సాయుధ దళాధిపతుల పదవీ కాలపరిమితి

నాల్గేళ్ళ నుండి మూడేళ్లకు తగ్గింపు

న్యూఢిల్లీ, జన 19

భారత సాయుధ దళాల అధిపతులు సర్వ సేనాని, వైమానిక దళాధిపతి, నౌకా దళాధిపతి-పదవీ కాలాన్ని ఒక సంవత్సరం తగ్గించినట్లు తెలుస్తున్నది.

అసలు ఈ ముగ్గురి పదవీ కాలపరిమితి నాల్గు సంవత్సరాలుండేది. ఇప్పుడు మూడు సంవత్సరాలకు తగ్గించబడుతున్నదన్న మాట. ఆ పదవుల్లో ఉన్నవారు మూడేళ్ల తర్వాతగానీ, వారి వయః పరిమితి ముగిసిన తర్వాతగానీ-ఏది ముందు సంభవిస్తే అప్పుడు-రిటైర్ కావాల్సి ఉంటుంది.

ప్రస్తుత సర్వసేనాని జనరల్ జె.ఎన్. చౌదరి పదవీ కాలపరిమితి 1966 జూన్‌తో ముగుస్తుంది- కాని ఆయన వయః పరిమితి-68 సంవత్సరాలు-మే 10వ తేదీతోనే ముగుస్తుంది- ఆయన పదవీ కాలం పొడిగిస్తూ జనవరి చౌదరి మే 10వ తేదీనవే రిటైర్ కావాల్సి ఉంటుంది.

మహారాష్ట్రకు అక్రమంగా మొక్కజొన్న రవాణా

నిజామాబాదులో రెండు కేసుల పట్టుబడి

నిజామాబాద్, జనవరి 19

నిజామాబాద్ జిల్లా కామారెడ్డిలోని సమీపములో 88 బస్తాల మొక్కజొన్నను డిప్యూటీ తహసీల్దార్ గంగాధరరావు జోషి పట్టుకున్నారు. యీ మొక్కజొన్నను మహారాష్ట్రకు చేరవేయ ప్రయత్నము జరుగుతుండగా పట్టుకోవడమైంది.

మహారాష్ట్రకు చేరవేస్తున్న మరో 80క్వింటాల్ మొక్కజొన్నను గూడా తహసీల్దారు వరకురామరెడ్డి పట్టుకున్నారు.

జీవిత చిత్రణ

తొలి భారత మహిళా ప్రధాని, మన నాయకురాలు శ్రీమతి ఇందిరా

కొత్త ఢిల్లీ, జనవరి 19

కాంగ్రెసు పార్లమెంటరీ పక్ష నాయకురాలుగా ఎన్నికైన శ్రీమతి ఇందిరాగాంధి, భారతదేశపు తొలి మహిళా ప్రధాని కాబోతున్నది.

వంశపారంపర్యంగా వస్తున్న ఉన్నత రాజకీయ ప్రమాణాలకు వీరు వారసులు; జాతి ఆదరణపొందిన రాజకీయ నాయకురాలు. వయస్సు 49 సంవత్సరాలు. 47 కోట్ల జనాభా గల దేశ ప్రజాస్వామిక భారతాన్ని నడుపబోతున్నది.

శ్రీమతి ఇందిర శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె. తండ్రితో పాటు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొంటూ, కష్టనష్టాలను పంచుకున్నది. తండ్రితోపాటు, భారతదేశపునర్నిర్మాణంలోనూ పాలుపంచుకున్నది.

వీరు పసితనంనుండి రాజకీయాల యెడల శ్రద్ధ ప్రదర్శిస్తూ వచ్చారు. వీరి రాజకీయ పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలన్న కాంక్షతో తండ్రి శ్రీ నెహ్రూ కైలునుండి ప్రపంచ చరిత్రను వివరిస్తూ జాబులు వ్రాశారు.

అదే తరువాత ప్రపంచ ఖ్యాతి గన్న "ప్రపంచ చరిత్ర" పేర గ్రంథ రూపం తీసికున్నది.

తన 21 వ యేట శ్రీమతి ఇందిర స్వాతంత్ర్య ఉద్యమంలో చేరింది. పద మూడు మాసాలు జైలులో వున్నది. తండ్రి నీడ పెరుగుతూ వారి ఉత్తమ గుణాలను పుణికి పుచ్చుకొన్నది.

కాంగ్రెస్ నాయకత్వాన మహిళా యువజనోద్యమాల నిర్మాణానికి కృషి చేసింది.

గత దశాబ్దకాలంలోనూ శ్రీమతి ఇందిర విశేషానుభవాన్ని గడించి, నాయకత్వ స్థాయికి అభివృద్ధి చెందింది. కాంగ్రెసు అఖిలభారత వర్గ స్థాయిలో సంస్థ ముఖ్య నిర్ణయాల రూపకల్పనలో పాల్గొన్నది- 1955 లో కాంగ్రెసు కార్యవర్గ సభ్యురాలుగా ఎన్నికైనది; 1959 లో కాంగ్రెస్ సంస్థకే అధ్యక్షురాలైనది.

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ రూపొందించిన సోషలిజం. మత నిరపేక్ష రాజ్యాంగం, అలీన అభిధానాలయెడల వారు ప్రదర్శిస్తున్న ఆసక్తి శ్రీమతి ఇందిరాగాంధి ప్రభావాన్ని నిర్మించింది- పాంథిక సేవలో పాల్గొన్నారు, మత కలహాలు దేశములో చెలరేగిన రోజులలో ప్రజలను శాంతింప చేయుటకు వీరితో కృషిచేశారు, ప్రజల మానసిక స్థయిర్యాభివృద్ధికి పాటుబడ్డారు.

పాకిస్తాన్ దురాక్రమణ ప్రారంభించడముతోనూ, పాకిస్తాన్ దొంగ దాటుగా కాశ్మీరులో దొరదాటు దాడ్లను ప్రవేశపెట్టడం చేతనూ ఏర్పడిన కల్లోలస్థితిలో కాశ్మీరు పరగటించిన తొలిభారతమంత్రిణి వీరే.

ఎప్పుడూ తండ్రివెంటుంటూ, వారితో ఆసియా, ఆఫ్రికా, అమెరికా ఖండపు దేశాలలో పర్యటించారు- వీరు పలుసార్లు సోవియటు యూనియన్ వెళ్ళారు- రష్యాలో విప్లవం జరుగుతున్న కాలములో జన్మించటం చేత, రష్యాయెడల వీరికెంతో అభిమానం. రష్యాలోపలే, శ్రీమతి ఇందిరాగాంధీ అమెరికాలోకూడా యెంతో ఆదరణను పొందింది.

యునెస్కో సమావేశాలకు వెళ్ళిన భారత ప్రతినిధి వర్గాలకు పలుసార్లు శ్రీమతి ఇందిర నాయకత్వం వహించింది- కాలుసుపార్లు యునెస్కో కార్యవర్గ సభ్యురాలుగా ఎన్నికైనది.

కరిపాలనానుభవాన్ని వీరికి కొంచెం క్రితమే సమయం తండ్రి మరణానంతరము 1964లో వీరు తొలిసారి మంత్రివర్గములో చేరి రేడియో-సమాచారశాఖను నిర్వహిస్తున్నారు- వీరు అశాఖను పునర్నిర్మించి, మరింత సమర్థవంతంగా పనిచేసేట్లు కృషి చేశారు.

ప్రజాశ్రేయాళ్ళ ఆర్థిక విధానాల, స్వయంసమృద్ధి, మతనిరపేక్ష ప్రజాస్వామికతల యెడల వీరికి గాఢ విశ్వాసంవున్నది వీటితోపాటు, అలీన విదేశాంగవిధానం ఒక్కటే, భారత ప్రజా స్వామికానికి పెట్టని కోటలని, భారతదేశం దానికి భిన్నమయిన విధానాన్ని అనుసరించి వుంటే, మొన్నటి పాకిస్తానుదాడిని కట్టుకుని నిలువగలిగేదికాదు శ్రీమతి ఇందిర విశ్వాసం.

సోషలిసు విధానాన్ని అర్థికాభివృద్ధికి అన్వయింప చేయకపోయిన సంపదను సమాజములోని అన్నివర్గాల వారికి సమంగా పంపక మయ్యేట్లు చూపటం సాధ్యంగాదని వీరిక్రమ్మశం.

శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి వలె పాకిస్తాన్‌తో స్నేహ సంబంధాలను వీరు గాఢంగా కాంక్షిస్తున్నారు- అలీన విధానం ఒక్కటే భారతదేశాంగవిధికి ముఖ్యమయినదని వీరిశాసం. దేశం తనకాళ్ళమీద తానునిలువాలని వీరి ఆశయం. అట్లని విదేశీ సహాయాన్ని అర్థించడానికి మాత్రం వీరు వ్యతిరేకులుకారు- ఉన్నదాన్ని పొదుపుగా వాడుకోవాలన్నదే వీరి అభిమతం.

శ్రీ జవహర్‌లాలు తీవ్రతరమయిన రోజులలో వారికర్యాత శ్రీమతిఇందిర దేశానికి నాయకత్వం వహిస్తుందన్నది, ఇది జనవాక్కు. శ్రీమతి ఇందిరగానీ, వీరితండ్రిగానీ ఈ సూచనను అంగీకరించ లేదు. ఆఖరి పార్లమెంటరీ పక్ష ఖ్యాతిని కూడా వీరు నిరాకరించారు.

1959 లో వీరు కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు మెంబరుగా ఎన్నికైనారు- వీరు కాంగ్రెసు సంస్థకు అధ్యక్షులుగా ఉన్న రోజులలోనే మరాఠీ, గుజరాత్ ప్రజాభీష్టం ప్రకారం ప్రత్యేక రాష్ట్రాలు ఏర్పాటయినాయి. ప్రభుత్వం ఈ నిర్ణయానికి రావటానికి వీరి కృషి ఎంతో తోడ్పడింది-

మౌలానా ఆజాద్, పండిట్ పంత్, శ్రీ లాల్ బహదూరులు నాయకురాలిగా రాణించ గల శక్తి సామర్థ్యాలు వీరిలో వున్నట్లు గుర్తించారు

ఈవిశ్వాసంతోనే శ్రీశాస్త్రి తొలుత వీరికి కాబినెట్ హోదా గల మంత్రి పదవి ఇస్తామన్నారు. మంత్రివర్గ అతర సమితిలో వీరిని నియమించారు. శ్రీమతి ఇందిర 1917 వ సంవత్సరం నవంబరు 19 వ తేదీన అలహాబాదులో జన్మించారు. వీరి పూర్తి పేరు ఇందిరా ప్రియదర్శిని.

వీరి విద్యాభ్యాసం తొలుత భారతదేశంలోనే ప్రారంభమయింది. తరువాత స్విట్జర్లాండు, ఆక్స్‌ఫర్డు, విశ్వభారతి విశ్వ విద్యాలయాలలో కొనసాగింది. అందుచేతనే వారిమీద శరదీంద్ర నాథ ఠాకూర్ ప్రభావం పడింది.

అలహాబాదులోని వీరినివాసగృహం అనాథశరణం రాజకీయ కార్యక్రమాలకూ, చర్చలకూ నిలయం కావటం చేత జాతీయ ఉద్యమ ప్రభావం వసితనములో వీరిపై పడింది. తన 12వవటనే అరువేల మంది బాల బాలికల వానర సేనను తయారుచేసి కాంగ్రెసు కు సాయపడింది.

పూనా లోర్డింగు విద్యాలయంలో చదువుతూ శ్రీమతి ఇందిర నగర వీధి ప్రజానీకంలో భారీ బాడ్జీలను పోత్సహించారు.

తాము ఇంగ్లండులో చదువుతున్న కాలంలో కూడా విద్యార్థి ఉద్యమం యెడల శ్రద్ధచూపారు ఈఅనుభవంతో వీరుతన 21వవట జాతీయకాంగ్రెసులో చేరారు. 1937 ఎన్నికలలో వీరు కాంగ్రెసుకు ప్రచారం చేశారు

1942లో వీరు శ్రీ ఫిరోజ్ గాంధిని వివాహమాడారు. తరువాత కొంత కాలానికి దంపతులను ప్రభుత్వంఅరెస్టు చేసి జైలులో నిర్బంధించింది.

శ్రీమతి ఇందిర భర్త శ్రీ ఫిరోజ్ గాంధి చనిపోయారు. వీరికి ఇరువురు కుమారులున్నారు.

మతకలహాలు రేగిన సమయంలో వీరు గాంధీజీతో కల్లోలప్రాంతాలలో పని చేశారు.

1959లో జరిగిన నాగపూరు కాంగ్రెసుకు అధ్యక్షత వహించారు. తరువాత కార్యవర్గసభ్యుల ఎన్నికకు జరిగినరెండుఎన్నికలలోనూ ఏకగ్రీవముగా ఎన్నికై వచ్చారు.

పలుసాంఘికసేవా సంస్థలతో శ్రీమతి ఇందిరకు సంబంధం ఉన్నది. కొన్ని సంస్థలకు వీరు ట్రస్టీగాకూడా పనిచేస్తున్నారు.

1962లో చైనా భారతదేశంమీద దాడిచేసిన సమయములో శ్రీమతి ఇందిర జవాన్ల సంక్షేమానికి, వారి కుటుంబాల సంక్షేమానికి కృషి చేశారు. పొరకడుగా సమితి అధ్యక్షులుగాపనిచేస్తూఅతిముఖ్యకార్యక్రమాలను వీరు నిర్వహిస్తున్నారు.

వీరికి రాజకీయాలు, సాంఘిక సేవపైనే కాక విద్య, లలితకళల యెడల కూడా అత్యంతాసక్తి ఉన్నది. వీరు ఉమధ్యనే సంగీత నాటక అకాడమీకి అధ్యక్షులుగా ఎన్నికయినారు. పత్రులంటే వీరికెంతో ప్రీతి. చదవటం రాయటం, మచుమీద ఆడే ఆటలయెడల వీరికి అసక్తి. మెడే హామూలయవిద్యాలయం కమిటీలో వీరు సభ్యురాలుగా వున్నారు.

శ్రీమతి ఇందిరకు అఖిల భారత చేతివృత్తులబోర్డు, పిల్లలపుస్తక సంస్థతో కూడా సంబంధము ఉన్నది. జవహర్‌లాల్ స్మారక నిధి సంస్థకు కార్యదర్శినిగా పనిచేస్తున్నారు.

హుస్సేనీ వాలా హెడ్‌వర్క్సువద్ద శాస్త్రి చితాభస్మ నిమజ్జన

ఇండియా. పాకిస్తాన్ సరిహద్దుల్లో

న్యూఢిల్లీ, జన 19

ఇండియా, పాకిస్తాన్ల సరిహద్దుల్లోగల హుస్సేనీవాలా హెడ్ వర్క్సు వద్ద స్వర్గీయ శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి చితాభస్మం నిమజ్జనం చేయబడుతుంది.

నేడీ విషయాన్ని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రాంకిషన్ తెలియజేశారు. చితాభస్మాన్ని జనవరి 22 వ శ్రీ రాంకిషన్ స్వీకరిస్తారు. చితాభస్మ పాత్రను పంజాబ్ రాష్ట్రంలో పలుచోట్లకు పంపబడిన అనంతరం జనవరి 81న నిమజ్జన జరుగుతుంది.

1964 లో 8[illegible]7 రోడ్డు ప్రమాదాలు

రాష్ట్రంలో 638 మంది మృతి

హైదరాబాదు, జన 19

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు సంభవించిన ప్రదేశాల్లో అగ్రస్థానము కృష్ణాజిల్లాది. అతరువాతి స్థానం రాజధాని నగరానికి సంక్రమిస్తున్నది.

1964 లెక్కల ప్రకారం ఆయేడు కృష్ణాజిల్లాలో 1056రోడ్డుప్రమాదాలు జరుగగా అంతనగరాల్లో వంద ప్రమాదాలు సంభవించాయి. కాని ఈప్రమాదాల్లో చనిపోయినవారి సంఖ్య మాత్రము సమానముగానేఉంది - 48 మాత్రమే.

గుంటూరుజిల్లాలో 88 ప్రమాదాలే జరిగినా చనిపోయినవారి సంఖ్య 87 ఉంది.

మొత్తంమీద 1964 లో మొత్తం 8[illegible]7 రోడ్డుప్రమాదాలు సంభవించగా 638 మంది చనిపోయారు, 880మంది గాయపడ్డారు.

నైజీరియా సైనిక ప్రభుత్వ అధినేతపై హత్యాప్రయత్న వైఫల్యం

దేశంపై మేజర్ జనరల్ ఇరోన్సీ అధికారం

స్థిరపడుతున్నట్లు వార్తలు

కొటోనూ (దహోమి), జనవరి 19

నైజీరియా సైనిక ప్రభుత్వ అధినేత మేజర్ జనరల్ జాన్సన్ అన్సీ ఇరోన్సీపై హత్యాప్రయత్నం జరిగినదనీ, అప్పటినుండి వీరిని అజ్ఞాతుడై కాపాడుతున్నారని తెలియవచ్చింది.

సైనికోద్యోగి ఒకరు, రక్షణవలయాన్ని తప్పుకుని ఇరోన్సీని కాల్చుటకు ప్రయత్నించగా, ఇరోన్సీ అక్షరక్షకులు అతనిని పట్టుకున్నారని తెలియవచ్చింది.

కొందరు సైనికాధికారులనుకూడా కాల్చి చంపినట్లు వచ్చిన వార్తలు ఇంకా ధృవపడలేదు.

గతవారం తిరుగుబాటుదారులతో తొలగించబడిన రాజకీయ నాయకులను వార్త పత్రికలు తీవ్రంగా విమర్శించాయి. నైవ్యం దేశంపై స్థిరమైన అధికార ప్రాబల్యాన్ని సాధించగలిగినట్లు వార్తలు వస్తున్నాయి.

దేశపాలనను నిరహించుటకు ఫెడరల్ ప్రభుత్వ స్థానే సైనిక పాలనాయంత్రాంగాన్ని ఏర్పరచుటకు మేజర్ జనరల్ ఇరోన్సీ అన్సీ సిద్ధంచేశారు.

దేశంలోని ఒక్కొక్క రాష్ట్రానికి ఒక్కొక్క మిలిటరీ గవర్నరును ఏర్పరచుతారనీ, ఇప్పటివరకూ పని చేస్తున్న పౌర ఉద్యోగులే వీరి ఆధిపత్యాన పాలనా కార్యక్రమాన్ని నిర్వహిస్తారని అంటున్నారు.

దేశంలో అల్లరులులేవు పరిస్థితి ప్రశాంతంగా ఉన్నది.

తొలగించబడిన ప్రధాని అబూబేకర్ బాడ ఇతనకూడా తెలియ లేదు.

చిన్న టెలివిజన్ కెమేరా

లండన్, జన 19

బాలా చిన్న టెలివిజన్ కెమేరా బ్రిటన్‌లో ఇటీవల తయారయినది. దీనిని పైలేలో కెటరిక్ తయారు చేసినది. వ్యాసము 2 1/8 అంగుళాలు మాత్రమే. సొంతకైట్లూ, ఆప్లిఫయర్ ఉంటవి. సన్నటి గొట్టాలలో వస్త్రం వంటి కాటిని కలిపెట్టేమిత్రం ప్రత్యేకముగా దీనిని తయారుచేశారు. పౌరనిర్మాణ పరిశ్రమకూ, నూనెశుద్ధికర్తాగారాలవంటి వాటికి బాగాఉపయోగపడుతుంది.

....

వార్తా పత్రికల ఏజంట్ల సంఘం

హైదరాబాద్, జన 19

అబిడ్స్‌రోడ్‌లోని వార్తా పత్రికల ఏజంటు శ్రీ చగన్‌లాల్ అధ్యక్షతన వార్తాపత్రికలు పీరియాడికల్స్ ఏజంట్ల సంఘం 17 వ తేదీన ఏర్పాటయింది.

ఇతర కార్యకర్తలు వీరు: ఉపాధ్యక్షులు మహ్మద్ మల్లాహి (సంగీతకళ) ప్రధాన కార్యదర్శి మహ్మద్ యూసుఫ్ (బాదర్‌ఘాట్) సంయుక్త కార్యదర్శి విష్ణువర్ధనరావు (కోఠి), కోశాధికారి జ్ఞానీలాల్ (మచిలీకమాన్).

కష్టకాలంతప్పించి సౌభాగ్యం సృష్టించాలి

శ్రీమతి ఇందిరకు శ్రీ కామరాజ్-శ్రీ నందా శుభాభి నందనలు

న్యూఢిల్లీ, జనవరి 19

భారతదేశానికి నాయకత్వము వహించే ప్రధాన మంత్రి పదవికి ఈవేళ శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నికైనట్లు ఫలితం వెల్లడించబడిన అనంతరము పార్టీ సమావేశంలో పదవిలో మెపార్టీ నాయకుని స్థానం ఆక్రమించి కూర్చున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఆమెను అభినందిస్తూ దేశం అతిక్లిష్టతరుణంలో ఉన్న ఈ నాడు ప్రధానిగా శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నికైనారని ఆహారసమస్య, ఆర్థిక సమస్య పరిష్కారం నిమిత్తం ఎదురుచూస్తున్న తరుణమిది అనీ దీనితోడు దేశభద్రతను పరిరక్షించాల్సినబాధ్యత కూడా ఉందనీ ప్రస్తావించారు. ఈ సమస్యలన్నింటినీ సంతృప్తికరంగా పరిష్కరించుటకోసానికి మనమంతా సహకార స్ఫూర్తితో ఐకమత్యంతోపనిచేయాలని శ్రీ కామరాజ్ ప్రతిపాదించారు. మన ప్రజల జీవనస్థితి గతులను అభివృద్ధి కేవాలి. ఇందుకై నూతన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో మనం ఎల్లరమూ సహకరించి ఆమె కృషికి చేయూతనివ్వాలని శ్రీ కామరాజ్ అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి నూతన భారత నాయకత్వానికి నేడు ఎన్నిక కావడాన్ని బహు భారతమైన బాధ్యతగా శ్రీ కామరాజ్ అభివర్ణించారు. భారత నాయకత్వభారవహనకు ఆమె పూనుకొంటున్నారు. నిర్దిష్టంగా సమగ్రంగా ఆమె నాయకత్వం కొనసాగడానికి మన అందరి సహకార సుహృద్భావాలూ అవసరం. ప్రజలకు ఇతరన్న మంచి జీవన సౌకర్యాలు లభించే పరిపాలనను, దేశాన్ని ఎదుర్కొంటున్నసమస్యల్ని పరిష్కరించే సమగ్రతను శ్రీమతి ఇందిర అందజేసి నూతన వాతావరణాన్ని సృష్టించగలదని ఆశిస్తున్నామని శ్రీ కామరాజ్ అన్నారు.

శ్రీ నందా అభినందనలు

శ్రీ కామరాజ్ నూతన నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధిని పరిచయంచేస్తూ ప్రసంగించిన అనంతరం తాత్కాలిక ప్రధాని శ్రీ నందా హర్షధ్వనులమధ్యలేచి అభినందించారు. ఆమె మార్గదర్శకత్వాన భారత జాతీయ కాంగ్రెసు సంస్థ బలవత్తరంగా అభివృద్ధి చెంది క్రమంగా దేశం సైకళోపేతస్థాయిని అందుకొని సామాజిక న్యాయము, శాంతి, సుస్థిరత దేశంలోను శాంతి అంతర్జాతీయంగాను నెలకొంటుందని శ్రీ నందా తన ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

మురార్జీ వాగ్దానం

ఎన్నిక అనంతరం ప్రత్యర్థిగా నిలిచిన శ్రీ మురార్జీదేశాయి శ్రీమతి ఇందిరాగాంధి విజయానికి స్వాగతము పలికిన శుభాకాంక్షలు తెలిపారు. తాను సర్వవిధాలా ఆమెతో సహకరిస్తానని ఆయన కాంగ్రెసు పార్లమెంటరీ సమావేశములో ప్రసంగిస్తూ వాగ్దానం చేశారు. తన ఆత్మగౌరవానికి అనుకైన పద్ధతిని దేశ ప్రయోజనాలకు అనుకూలమైన పూర్తి సహకారాన్ని తాను నిరంతరం అందజేస్తానని శ్రీ మురార్జీ అన్నారు. గడచిన విషయాల శల్య పరీక్ష అక్కరలేదు గాని ఏమైనప్పటికీ ముందు పార్టీలోను దేశంలోనూ నిర్భయ వాతావరణం అనువర్తింప జరగలదని తాను ఆశిస్తున్నట్లు శ్రీ మురార్జీఅన్నారు.

వడ్డీలేకుండా 75 లక్షల స్టెర్లింగుల అప్పు

ఇండియా కరువు పరిస్థితుల నధిగమించుటకు ఇస్తున్నట్లు బ్రిటన్ వెల్లడి

లండన్, జన 19

కరువు పరిస్థితులను అధిగమించుటకు వీలుగా, 75 లక్షల స్టెర్లింగుల

ప్రణాళికా ప్రమాణ నిర్ణయం

ఖర్చుచేసే సొమ్ముపరిమాణాన్ని బట్టి నిర్ణయించరాదని

డా. మాథుర్ వివరణ

హైదరాబాదు, జన 19

ప్రణాళికా పరిమాణము దానికి కేటాయించిన నిధుల పరిమాణంపయి గాక, సౌకర్యవనరులపై ఆధారపడి ఉంటుందని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్థికశాస్త్రాధ్యక్షులు డా. గౌతమ మాథుర్ అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అర్థశాస్త్రంలో వారు ప్రణాళికలపై ప్రసంగించారు.

అసలు వనరులు ఉంటే సొమ్ము ఎలాగైనా కూర్చవచ్చునన్నారు. ద్రవ్యం దేశఆర్థికాభివృద్ధికి విరియోగపడే ఇంజన్ అయిలు వంటిదన్నారు.

మన దేశములో శాస్త్రీయవనరులను అంచనావేయకుండా, ప్రణాళికా పరిమాణాన్ని దానికి కేటాయించిన సొమ్ము పరిమాణాన్నిబట్టి నిర్ణయించబడుతున్నదని వివరించారు.

అర్థశాస్త్రులు ప్రణాళికలను అధ్యయనంచేసి, సొమ్ము వృథాగా ఖర్చవుతుందేమో పరిశీలించాలని అన్నారు.

తాష్కెంట్ ఒప్పందం

పట్ల ట్యునీషియా హర్షం

లాహోర్‌లో మోంగిస్లా

వెల్లడి

కరాచీ, జనవరి 19

భారత ఉపఖండములోనే కాక అంతర్జాతీయ రంగములో కూడా శాంతి వాతావరణం నిమిత్తము ఇండియా-పాకిస్తాన్‌లమధ్య వివాదాల పరిష్కారం అత్యంతావశ్యకమని ట్యునీషియా అధ్యక్షుడు హబీబ్ బోర్గిబా ప్రత్యేక ప్రతినిధి ఎం. మోంగిస్లా లాహోర్‌లో మాట్లాడుతూ నిన్న అన్నారు.

మోంగిస్లా పెషావర్ నుండి కరాచీ వెళుతూ లాహోర్‌లో నిన్న సాయంత్రము కొద్దిసేపుఆగాడు-తాష్కెంట్ ఒప్పందము-ట్ల ట్యునీషియా వాయకులు హర్షం వెల్లడిస్తున్నట్లాతడు పేర్కొన్నాడు. ఉభయదేశాల మధ్య గల వివాదాల పరిష్కారానికి ఇది దారి తీయగలదన్నాడు.

నేడు స్లిం ఢిల్లీకి బయలు దేరుతున్నాడు.

నేటి రాత్రి నేటి రాత్రి

మహబూబ్ ప్రొడక్షన్స్

మదర్ ఇండియా

(టెక్నికలర్)

తా: నర్గిస్, రాజ్‌కుమార్, రాజేంద్రకుమార్, సునీల్ దత్.

ఆషాటాకీస్-బాలిండ, హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-30, 9-30

హైదరాబాద్ టిన్ ప్రొడక్ట్స్ లిమిటెడ్

హైదరాబాద్ అం. ప.

కంపెనీ మేనేజింగ్ డైరెక్టరుగా 1-3-66 నుండి 5 సంవత్సరముల కాలమునకు శ్రీ ఎమ్. జావూద్ నియామకమునకై కేంద్ర ప్రభుత్వమునకు దరఖాస్తు పంపుటకు కంపెనీ ప్రతిపాదించినదని ఇందుమూలమున కంపెనీల 1956 చట్టం 640 బి (2) (ఎ) అండ్ (బి) ప్రకారము హైదరాబాద్ టిన్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ వాటాదార్లందరకు తెల్పనైనది. ఈ నియామకమును 18-1-1966 న జరిగిన సర్వసభ్య సమావేశంలో కంపెనీచే సర్వసమ్మతం జరిగియున్నది.

బోర్డు అనుమతిన,

నౌషేర్ ఎస్. చెన్నాయ్

చైర్మన్

హైదరాబాద్ టిన్ ప్రొడక్ట్స్ లిమిటెడ్

హైదరాబాద్
తేది: 19-1-66

గొప్ప వేలం అమ్మకం

భారతాద్యతుని తరపున హోటల్ రైల్వే స్టోర్స్ కంట్రోలర్ సూచనల ప్రకారం నిజాం దాబాద్ మెట్టుగూడ లోని జనరల్ స్టోర్స్ డిపోలో 1966 జనవరి 28 & 29 తేదీలు శుక్ర, శనివారములు ఉ. 10-30 కు వేలం అమ్మకం గలదు.

వందలాది టన్నులలోగల ఫ్రెస్‌స్క్రాప్ మెల్టింగ్‌స్క్రాప్, ఇండస్ట్రియల్ స్క్రాప్ 180/205 మరియు 18/27, బిటర్లుపట్టే ఖాళీ బరల్, డమ్ములు రబ్బర్ బూస్ క్యాబ్ టాప్ పైపులు, కూజాలు, రద్దీలాగిరం జాతితెక్క స్క్రాప్ మొదలగునవి గలవు వేలమునకు 4 రోజుల ముందు తనిఖీ. వివరములు గల కాటలాగ్‌కై సంప్రదించండి,

జె. మూసా అండ్ సన్స్ ఆక్షనీర్స్

దివాన్‌దేవిడి, హైదరాబాద్-2 (అం. ప.)

గ్రామ్స్: ఆక్షనీర్స్ ఫో : 44111.

పెండ్లికన్న ముందు - పెండ్లి తరువాత



45 సం॥ రముల అనుభవముగల భారతదేశములోనే గాక ఇతర దేశాలలో పేరుగాంచిన డా॥ చౌహాన్ (గవర్నమెంటు రిజిష్టర్డు) మగవాండ్లు గాని ఆడవాండ్లు గాని గుప్తరోగముగలవారు మొదటిసారిమే వచ్చి డాక్టరు గారిని సంప్రదించి మొదటిసారిమే వచ్చి సరికొత్త యౌవనము పొందండి. డాక్టరుగారు లక్షలరోగులకు కాపుగేసినవారు.

ఒకవేళ భిన్నతనములో రెండువనలవల్లనైన, మరియు పెద్ద వయస్సులో బలహీనతవల్లనైన, మరియు వివిధములవల్లనైన బలహీనము తగ్గినయెడల మీరు భయపడకూడదు. డాక్టరువద్దకు వచ్చి మీ జీవితము ఎప్పటికి సుఖముగా గుంతుకోగలరు.

ముఖ్యవిషయము :- ప్రతిఒక్క బలహీనత, జ్ఞాపకశక్తిలేదా! మీద తిన్న అన్నము శరీరానికి పట్టక బలహీనత ఉన్నయెడల, మూత్రము యొక్క తరోగమైన, పైల్స్. దమ్ము వివిధమైన మీకు సంతోషములేకుండ కాగుగా చేయబడును. పరమల బలహీనత విశదవివరణలతో చేయబడును ఒకే రోజు కాగుగా చేయబడును.

సంప్రదింపు సమయము :- ఉ॥ గం. 8-00 నుండి 1-00 వరకు
సా॥ 4-00 గం. నుండి 9-00 వరకు

మేనేజర్: కుల్దీప్ మెడికల్ హాల్

(1947 స్థాపితము)

అతీయా హోటల్ పెనక సందులో, చాంద్రాయణ్ హైదరాబాద్

సమితి ఆహార సహాయం

కార్యక్రమానికై 205 మిలియన్ డాలర్లు

— వివిధ దేశాల వాగ్దానం

న్యూయార్కు, జన 19

ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆహార సహాయకార్యక్రమం నిమిత్తము వచ్చే మూడేళ్ళకుగాను మొత్తం 40 దేశాలనుండి 205 మిలియన్ డాలర్ల సహాయం వాగ్దత్తం కావించబడింది.

ముఖ్యంగా అమెరికాఖండుకు 180 మిలియన్ డాలర్లు ఇస్తుంది. కెనడా 27.5 మిలియన్ డాలర్లు ఇస్తానన్నది.

తూర్పు ఐరోపాలోని కమ్యూనిస్టు దేశాలేవీ కూడా ఈ సమితి ఆహార సహాయ కార్యక్రమానికి తమ వాటాను వాగ్దానం చేయలేదు. పోలెండు, యుగోస్లావియాలుమాత్రం తమ చెల్లింపుల్ని గురించి ఇంకా పరిశీలిస్తున్నట్లు తెలుపుతున్నాయి.

సమితి ఆహార సహాయకార్యక్రమాల నిమిత్తం 275 మిలియన్ డాలర్లు సేకరణను లక్ష్యంగా పెట్టుకున్నట్లు వాగ్దానాలు ఆ మేరకు లభించనందున ఆమొత్తం భర్తీ చేయడానికి కొనింకా ప్రయత్నాలు చేస్తానని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ. హెచ్. లోయెర్మా (నెదర్లాండ్స్) నిన్న తెలియజేశారు.

సమితిచే మూడేళ్ళ క్రితం ఏర్పాటు చేయబడిన ఈ ఆహార సహాయ కార్యక్రమం ప్రపంచ దేశాల్లోని అభివృద్ధి పథకాల్లోని కార్మికులకు ఉచితంగా ఆహారము అందజేయబడుతుంది.

భారత దేశానికి సహాయం

భారతదేశం పర్యాప్తం ఎదుర్కొంటున్న కరువు పరిస్థితులనుండి బైటపడడానికి వివిధ దేశాలవారు వాగ్దానము చేస్తున్న ఆహార సహాయం కాకరకు సమితి చేపట్టిన ప్రపంచాహార సహాయకార్యక్రమంద్వారానే సహాయం చేయబడవచ్చునని కూడా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ. హెచ్. లోయెర్మా అన్నాడు.

1963 నుండి 1965 వరకు ప్రపంచాహార సహాయకార్యక్రమము కొరకు భారతదేశం 750 వేల డాలర్ల వరకూ ఇచ్చేట్లు వాగ్దానం చేసియున్నది. భారత ప్రతినిధిగా నిన్నటి ఈ సమావేశానికి హాజరైన శ్రీ ఐ. ఎస్. చోప్రా ఈ వాగ్దానం ప్రకటించారు.

ఆస్ట్రేలియా నుండి గోధుమలు

సాధారణ వాణిజ్య సహాయాలుకాక అదనముగా విదేశాలకు సహాయం చేయడానికి ఆస్ట్రేలియావర్తకనిసం 30 మిలియన్ బుషెళ్ళ గోధుమలు ఉన్నట్లు అమెరికా అంచనావేస్తున్నది. అయితే భారతదేశపు ఆహార కొరతను తట్టుకోడానికి ఇందులో యెంత గోధుమ పంపబడేది మాత్రం పేర్కొనబడ లేదు. ఆహారసహాయంలో అధికభాగదేశాలకన్న ఆస్ట్రేలియా భారత దేశానికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు నిన్న ఆస్ట్రేలియా రాజధాని కాన్‌బెర్రాలో ప్రకటింపబడింది. విదేశాలకు యెగుమతులకై ఆస్ట్రేలియా ద్ధమొత్తం 170మిలియన్ బుషెళ్ల గోధుమ ఉంటుందని కింద శుటికన్న ఈమొత్తం తక్కువేనని అమెరికా అధికారులు అంచనా వేశారు. సాధారణముగా ఆస్ట్రేలియా నుండి పటా భారతదేశానికి వ్యాపార రంగం ద్వారా 7500000 బుషెళ్ళ గోధుమ పంపబడుతున్నది. ఇంతకు మించి ఎంత గోధుమను కరువు నివారణకు పంపేది ఆస్ట్రేలియా తెలుపలేదు.

భారత దేశానికి మొత్తము మీద 19 మిలియన్ టన్నులదాకా గోధుమ అవసరమవుతుంది. సహాయానికై భారత దేశం ఆస్ట్రేలియాతో సహా 18 - 14 దేశాలను కోరింది.

మలావీ వ్యాపారస్తులకు ప్రధాని డా॥ బండా హెచ్చరిక

ప్రతిచిన్న ఉద్యోగిని బొంబాయి నుండి తేరాదని

బింబే (మలావి), జన 19

స్థానికుల్ని తమ తమ వ్యాపార సంస్థలలో ఉద్యోగులుగా నియమించుకోవాలికి ఇష్టపడని వ్యాపారస్తులకు మలావి ప్రధాని డా॥ హేస్టింగ్స్ బండా ఒక హెచ్చరిక చేశాడు. తమ దుకాణాల్లో పనిచేయడానికి బొంబాయి నుండి తమ చుట్టపక్కాలను రాబించుకొంటున్న ఆసియా వ్యాపారస్తుల పదతుల్ని నిరోధించ నిశ్చయనవన్నాడు

మలావి పార్లమెంటులో బడ్జెట్ చర్చకు జవాబిస్తూ దుకాణాల్లో పని చేయడానికి అర్హత సామర్థ్యముగల మలావి యువతీ యువకులు ఎందరో ఉన్నారన్నారు. సాంకేతిక నిపుణులు, నిపుణులయిన పనివారు మున్నగు వారిని ఇతర దేశాలనుండి తెచ్చుకొన్నప్పటికీ దుకాణాల్లో పనిచేసేందుకు స్థానికుల్ని మలావి వ్యాపారస్తులు నియోగించుకోవాలని డా॥ బండా అన్నారు.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు బలం

రాష్ట్ర కార్మికవర్గం నిజమైన ప్రాతినిధ్య సంస్థ అని శ్రీ జి. సంజీవరెడ్డి వివరణ

హైదరాబాదు, జనవరి 19

రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలలో, తమ సంఘానికి అధిక సభ్యత్వమున్నదని నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకులు శ్రీ జి. సంజీవరెడ్డి అన్నారు.

రాష్ట్ర కార్మికవర్గ ప్రతినిధి తమ సంస్థేనని, గుంటూరులో దివకేతనం మీద పనిచేసే పొగాకు కార్మికులను వదలివేస్తే, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకంటె తమ సంస్థ బలమైనదని వివరించారు.

కోరికల దినం సందర్భంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనమని ఇతర పార్టీల కార్మికసంఘాలను ఆహ్వానించుమని, కార్మికులంతా పాల్గొనాలని మాత్రమే తాము విజ్ఞప్తిస్తామని శ్రీ రెడ్డి అన్నారు

శ్రీ వెంకటస్వామి నాయకుడుగా చెప్పుకొంటున్న డి. టి. ఆర్. మిల్సు యూనియన్ జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అనుబంధ సంస్థదనీ ప్రభుత్వం ఈ కార్మిక సంస్థను బలపరిచితే, తమ సంస్థ శిక్షణా నియమాన్ని పాటించదనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

మలేషియా నుండి బ్రిటిష్ సైన్యాల ఉపసంహరణ

వార్త యథార్థం కాదని

మలేషియా ఉప ప్రధాని రజాక్

వివరణ

కౌలాలంపూర్, జన 19

రోడీషియా తిరుగుబాటు ప్రభుత్వానికి సైనిక చర్యలు అమలు జరుపుటకు కనీసం 26 వేల సైన్యాలు కావలసి వుంటాయని బ్రిటిష్ ప్రధాని హెచ్చరించినట్లు జాగోస్‌లో జరిగిన కామన్వెల్తు దేశాల సమావేశానికి వెళ్ళి వచ్చిన మలేషియా ఉప ప్రధాని అబ్దుల్ రజాక్ చెప్పారు.

రోడీషియాలో సైనిక చర్యలకు దిగవలసివస్తే, ప్రస్తుతం మలేషియాను రక్షిస్తున్న 60 వేల బ్రిటిష్ సైన్యాలలో 25,000 సైన్యాన్ని ఉపసంహరించ వలసి వుంటుందని బ్రిటిష్ ప్రధాని అన్నట్లు, మలేషియా ప్రధానిఅభిప్రాయాలో చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ విల్సన్ అటువంటి ప్రకటన ఎన్నడూ చేయలేదని ఉప ప్రధాని రజాక్ చెప్పారు.

బ్రిటిష్-మలేషియా రక్షణ ఒప్పందం ప్రకారం తమ దేశంలో బ్రిటిష్ సైన్యాలున్నట్లు వీరు చెప్పారు.

బ్రిటన్ మలేషియా నుండి సైన్యాన్ని ఉపసంహరిస్తుందని చెప్పటం అసమంజసం అని వీరన్నారు.

4 కోట్ల వ్యయంతో బొంబాయిలో ఉన్నత స్థాయి హోటల్

న్యూఢిల్లీ, జనవరి 19

హిల్టన్స్ కంపెనీతో సహకరించి బొంబాయిలోని ప్రఖ్యాత వ్యాపారస్తుల బృందం ఒకటి నాల్గు కోట్ల రూపాయల వ్యయంతో ఒక ఉన్నత స్థాయి హోటల్‌ను బొంబాయిలో నిర్మించనున్నట్లు తెలుస్తున్నది.

ఒప్పందం ప్రకారం హిల్టన్స్ కంపెనీ వారు లాభాల్లో 33 శాతం తీసుకొని ఆ మొత్తంపై 60 శాతం అదాయపు పన్ను చెల్లిస్తారు.

ఈ హోటల్ ద్వారా పటాలిక్రేడ్ విదేశీ మారక ద్రవ్యం 30-40 లక్షల డాలర్లు ఉంటుందని అంచనా.

ప్రపంచాహార కార్యక్రమం

న్యూజీలాండ్ నుండి

రు॥ 86 లక్షలు విరాళం

వెల్లింగ్టన్, జన 18

1966-68 సంవత్సరాలకు ప్రపంచాహార కార్యక్రమానికిగాను న్యూజీలాండ్ ప్రభుత్వం దాదాపు 8600000 రూపాయలువిరాళంగాఇవ్వదలిచింది.

ఇందులోసగం ఆహార రూపంలోను, సగం నగదురూపంలోను చెల్లించబడుతుంది.

న్యూజీలాండ్ ప్రధాని కీత్‌హాల్డ్ నేడు ఈవిషయం ప్రకటించాడు.

రిపబ్లిక్ దినోత్సవ సైనిక విన్యాసం

2,00 మంది ఎన్.సి.సి. కేడెట్లు

ఢిల్లీ అగమనం

న్యూఢిల్లీ, జన 18

జాతీయ విద్యార్థి సైనిక దళం (ఎన్.సి.సి) కాలూకేనియర్, జూనియర్ విభాగాలకు చెందిన విద్యార్థి సైనికులు (కేడెట్లు), రిపబ్లిక్ దినోత్సవ సైనిక విన్యాసాలలో పాల్గొనడానికి ఢిల్లీకి చేరుకున్నారు. బాలికల విభాగంలో సీనియర్, జూనియర్ వింగ్స్‌కు చెందిన బాలికలు 800మందికి పైగా వీరిలో వున్నారు

ఢిల్లీ కంటోన్మెంట్‌లో ఆర్మీపరేడ్ గ్రౌండ్‌కు సమీపంలో గుడారాలలో వీరు బస చేశారు.

జనవరి 24న జరిగే ఉత్సవ సైనిక విన్యాసంనద్ధ రక్షణమంత్రి శ్రీ వై.బి. చవాన్ వందనం స్వీకరిస్తారు జనవరి 27న జాతీయవిద్యార్థిసైనికదళవిన్యాసము జరుగుతుంది.

దేశరక్షణ చట్టం కింద అరెస్టుకాబడిన వ్యక్తుల విడుదల

బెంగాల్ ముఖ్యమంత్రి ఆదేశం

కలకత్తా, జనవరి 19

పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల ఇండో-పాక్ పోరాటం సందర్భంలో భారతరక్షణ చట్టంకింద అరెస్టుచేయబడినవారిలో 10మంది తప్ప మిగతా వారినందరిని విడుదల చేయవలసిందని నేడు ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్ ఆదేశించారు.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో పై ప్రకటనచేస్తూ తాను కాశ్మీరు ప్రకటనతో పాటు అన్ని అంశాలను పరిశీలించి ఈ విడుదల ఆజ్ఞలను జారీ చేశానని శ్రీ సేన్ చెప్పారు.

అరెస్టు కాబడిన 836 మందిలో చాలామంది అందరూ మైనారిటీవర్గానికి చెందినవారేనని ఆయన అన్నారు.

నేడే ఆఖరి రోజు

ఆగ్నేయ ఆసియా లోని గూఢచారిత్రాన్ని చిత్రీకరించిన ఉన్నత గాథాచిత్రం

ఇంటర్‌పోల్ కోడ్ 8

(తాజాలోప్రొప్ అండ్ ఈస్ట్‌మన్ కలర్)

(పదేళ్లవారికు మాత్రమే)



ప్యాలెస్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

అద్భుతాకర్షణ:

"బిటిల్ రాస్కెల్"

అద్భుతాకర్షణ

కీ॥ శే॥ లాల్‌బహదూర్ శాస్త్రి అంత్యక్రియలు, అంతిమయాత్రల వార్తా చిత్రం ప్రదర్శించబడుచున్నది.

—హాన్సఫిల్మ్స్ రిలీజ్

అమ్‌ఖుద్ మహల్‌లో కీ॥ శే॥ లాల్‌బహదూర్ శాస్త్రి అంతిమ యాత్ర పాలం విమానాశ్రయం నుండి జనపథ్ మరియు స్మశానవాటిక, శాంతివనానికి ఊరేగింపు పూర్తి రీల్స్ ప్రదర్శించబడుచున్నవి.

రామానంద్ సాగర్ వారి:

ఆర్జూ

(ఈస్ట్‌మన్ కలర్)

సంగీతం : శంకర్ జైకిషన్

తా: రాజేందర్‌కుమార్, పద్మిని, ఫిరోజ్‌ఖాన్, వహీదా, నజీర్ హుసేన్, మెహమూద్.

22వ సంయుక్త వారం

జమ్‌ఖుద్- హైదరాబాద్

(పర్ కండిషన్స్)

మినర్వా-సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మినర్వా - సికింద్రాబాద్‌లో నేడే ఆఖరి రోజు

-కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్

10వ సంయుక్త వారం

చేతన్ ఆనంద్ వారి:

హఖీఖత్

(రాష్ట్రపతి పతకాన్ని పొందిన సముఖ హిందీ చిత్రం)

దర్శకత్వం: చేతన్ ఆనంద్ సంగీతం: మదన్ మోహన్

రాయల్ నటరాజ్

హైదరాబాద్ సికింద్రాబాద్

రోజు 3ఆటలు: 2-45, 6-00, 9-30

రాయల్‌లో అద్భుతాకర్షణ

కీ॥ శే॥ మనప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి తాష్కెంట్ ప్రయాణపు వార్తా చిత్రాన్ని రాయల్ టాకీసులో విశాంతి సమయానికి పూర్వం ప్రదర్శించబడును.

1. తాష్కెంట్ చేరుట, సన్మానం
2. తాష్కెంట్‌లో సమావేశ ప్రారంభం,
3. తాష్కెంటు నుండి పాలం విమానాశ్రయానికి అక్కడి నుండి ఢిల్లీలోని వారి నివాస గృహానికి భౌతిక కాయాన్ని తెచ్చుట.

నటరాజ్‌లో అద్భుతాకర్షణ

కీ॥ శే॥ లాల్‌బహదూర్ శాస్త్రి అంతిమయాత్ర అంత్యక్రియల వార్తా చిత్రం ప్రదర్శించబడుచున్నది.

12వ సంయుక్త వారం

ఎన్. ఎన్. సిప్పీ వారి:

గుమ్నామ్

(ఈస్ట్‌మన్ కలర్)

(పదేళ్లవారికు మాత్రమే)

దర్శకత్వం: రాజానవాతే సంగీతం: శంకర్ జైకిషన్

నౌరంగ్ మనోహర్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

21-1-1966 నుండి:

ప్రకాష్- గుల్బర్గా

అద్భుతాకర్షణ

కీ. శే. లాల్‌బహదూర్ శాస్త్రి అంత్యక్రియలు అంతిమయాత్రల వార్తాచిత్రం నౌరంగ్‌లో ప్రదర్శించబడుచున్నది.

... విజయ రిలీజ్

ఆఖరి రోజు

దీపక్- హైదరాబాద్

ఆటలు: 2-45, 6-00, 9-30

తా: ఎన్. టి. రామారావు, దేవిక, ఎస్.వి.రంగారావు, పద్మనాభం, శాంతారావు, గీతాంజలి.

ప్రత్యేకాకర్షణ

అంజలి, సాగర్‌లలో స్వర్గీయ లాల్‌బహద్దర్ శాస్త్రి అంత్యక్రియల దృశ్యాల్ని చూపే వార్తా చిత్రం చూపబడుచున్నది.

రవీంద్రా ఆర్టు పిక్చర్స్ వారి:

జమీందార్

దర్శకత్వం, స్క్రీన్ ప్లే:

వి. మధుసూదనరావు

నిర్మాణం:

తమ్మారెడ్డి కృష్ణమూర్తి

సాగర్-హైదరాబాద్ అంజలి-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30

6వ సంయుక్త వారం

ఒకే నటునిచే రెండు విభిన్న పాత్రలను పోషించడం

చలన చిత్రరంగంలో ప్రథమ పర్యాయం

కృష్ణుడు - దుర్యోధన

పాత్రల నటించిన

ఎన్. టి. రామారావు

సంగీతం: టి. వి. రాజు

తా: ఎన్. టి. రామారావు, శాంతారావు, ఉదయ్‌కుమార్, రాజశ్రీ, కాంతయ్య, శోభన్‌బాబు, భూపాళ, ప్రభాకరరెడ్డి, ముక్కామల, సత్యనారాయణ, కె. ఆర్. విజయ, ఎస్. వరలక్ష్మి, గీతాంజలి, రత్న.

ప్రభాత్ (హైదరాబాద్) అశోక్ (హైదరాబాద్) ప్యారడైజ్ (సికింద్రాబాద్)

రోజు 3 ఆటలు: 1-45, 5-45, 9-30

రామా (వరంగల్) అశోక్ (నిజామాబాద్) వెంకటలక్ష్మి (ఖమ్మం)

-ఎస్. ఎస్. ఏ వి. రిలీజ్

రెవిన్యూబోర్డు కార్యాలయం (ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్)
ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్

ఎస్. ఆర్. నెం. 49710/Ex/65-J1 తేది 15-1-66

ప్రకటన

విషయం: నారాయణగూడ ప్రభుత్వ డిస్టిలరీ మరియు కామారెడ్డి ప్రభుత్వ డిస్టిలరీకి 1966-66 సం॥నకు విప్పపువ్వు సరఫరా గురించి.

దిగువ నుదాహరించిన జిల్లాలనుండి వాటిలోదురుగా పేర్కొన్న మొత్తములలో ప్రభుత్వ డిస్టిలరీలకు విప్పపువ్వు సరఫరాకు టెండర్లుకోరబడుచున్నవి.

జిల్లా పేరు	మెట్రిక్ టన్నులలో పరిమాణం
1. నిజామాబాద్	350
2. కరీంనగర్	200
3. మెదక్	275
4. హైదరాబాద్	150
5. మహబూబ్‌నగర్	200
అచ్చంపేట తాలూకా 33 పెంటాస్ మినహా.	
6. నిర్మల్ వరకు ఆదిలాబాద్	200
లక్సెట్టిపేట, చిత్తూర్, నిర్మూర్, భావాపూర్ మఖల్ తాలూకాలు.	

2. టెండర్లు నీల్లు కవరులలో జాయింట్ సెక్రెటరి, బోర్డు ఆఫ్ రెవిన్యూ (ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్) చాంపల్లి స్టేషన్ రోడ్ హైద్రాబాద్ (ఆం.ప్ర) వారి కార్యాలయము పనిచేయు రోజులలో 21-2-1966 తేది సా॥ 3-00 గం. వరకు అందునట్లు పంపవలెను. తదుపరి వచ్చు టెండర్లు అంగీకరింపబడవు. పరాలములో అందిన టెండర్లను అదేరోజు సా॥ 4-00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షమున సహాయ కార్యదర్శి రెవిన్యూ బోర్డు (ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్) వారి యెదుట తెరువబడును.

3. సరియైన డిపాజిట్ మొత్తముకట్టి రెవిన్యూబోర్డు కార్యాలయము (ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్) హైదరాబాద్ వారి కార్యాలయంనుండి పొందు నియమిత ఫారముమీద పంపబడిన టెండర్లను మాత్రము అంగీకరింపబడును.

4. నిజామాబాద్ జిల్లానుండి దొరుకు విప్పపువ్వును నిజామాబాద్ జిల్లా కామారెడ్డి తాలూకా చక్రియాల్ యందుగల గవర్నమెంటు డిస్టిలరీకు సప్లయి చేయవలెను. మరియు ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలలో దొరుకు విప్పపువ్వును హైదరాబాద్ నగరములో నారాయణగూడయందుగల గవర్నమెంట్ డిస్టిలరీకు సప్లయి చేయవలెను.

5. గెలుపొందిన టెండరుదార్లు విప్పపువ్వును ఆయా గవర్నమెంట్ డిస్టిలరీలకు సరఫరాచేయుట 1966 సం॥ జూన్ మొదటి వారంనుండి ప్రారంభించవలెను. లేదా నారాయణగూడ గవర్నమెంట్ డిస్టిలరీ జనరల్ మేనేజరుగాని లేక ఎక్సైజ్ కమీషనర్‌గాని కోరిన యెడల పైన చెప్పబడిన తేదీకి పూర్వమే సరఫరాచేయుట ప్రారంభించవలెను.

6. టెండర్ వివరములుగాని లేక విప్పపువ్వు సప్లయిచేయు విధానముగాని లేక మిగతా ఇతర వివరములు రెవిన్యూబోర్డు (ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్) వారి కార్యాలయమునుండి కార్యాలయము పనిచేయు వేళలయందు పొందగలరు.

సం. × ×
జాయింట్ కార్యదర్శి.

ప్రకటన

సివిల్ సప్లయిస్ శాఖకు చెందిన దిగువ నుదాహరించిన అవిరి పరికరములను హైదరాబాద్, కైరతాబాద్‌లో సివిల్ సప్లయిస్ కమీషనర్ కార్యాలయంలో వేలం కమ్-టెండర్ ద్వారా 11-2-1966 సా॥ 2-00 గం. అమ్మబడును. వీటిని టెండర్లు డైరెక్టర్ సివిల్ సప్లయిస్‌కు తప్పనిసరిగా "అవిరి పరికరములకై టెండర్" అని పేర్కొని డిప్యూటీ డైరెక్టర్ సివిల్ సప్లయిస్‌కు 11-2-66 మధ్యాహ్నం 12-0 గం. అందజేయవలెను టెండర్లకు ఏ విధమైన నిబంధన జతపరచకుండా వుండవలెను. పరకువున్న టెండర్లు పరిశీలింపబడవు.

1. సిలోగాస్ దస్సు ఒక్క సేను 25 పౌన్లు.
2. ప్యారోడస్టు 6 సేనులు (అగ్రికల్చరల్ ఇన్ సెక్ట్సిసైడ్స్‌కు పెరిధరం కలిగియుండి) 28 పౌన్లు.
3. సిలోగాస్ పుట్టి పంపులు 44.

ఉజ్జాయింపు ధరలద్వారా అమ్మకం నిర్వహించే అధికారి ఉద్దేశ్యం పత్రికా రం లాటి పద్ధతులద్వారా లేక నిజాంశములద్వారా వేలం అమ్మకం వుండును. నిజ అంశములకు టెండర్లద్వారా ధరవుండును. సెక్యూరిటి డిపాజిట్ క్రింద చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ (సివిల్ సప్లయిస్)కు రు. 100/- చెల్లించి రసీదును వేలం అమ్మకం నిర్వహించు అధికారికి చూపించినట్లయితే వారే వేలం పాటలో పాల్గొనవలెను. టెండర్ అయ్యేయెడల సెక్యూరిటి డిపాజిట్ చెల్లించినట్లు రసీదును టెండర్ స్వీకరించే అధికారికి చూపించవలసి యుండును. లేకయెడల టెండర్ అంగీకరించబడదు వేలం అమ్మకం చివరలో టెండర్లు తెరువబడును. వేలంలో ఎక్కువపాటదారు లేక ఎక్కువ టెండర్‌దారు వివరయాన్ని బట్టి ఏ కారణముదూపక ఏ పాటనైన అంగీకరించుట లేక నిరాకరించే హక్కుకలిగి యున్న సివిల్ సప్లయిస్ కమీషనర్ ఆమోదాన్నిబట్టి అమ్మకం నిర్వహించే అధికారిచే కొన్నవారిగా తీర్మానించబడును. కొనుగోలుదారుగా తీర్మానించిన వ్యక్తి అట్టి తీర్మానం అయిన వెంటనే తనచే అంగీకరించిన పాటప్రకారం వేలమునకు వుంచిన వస్తువుల మొత్తము విలువలో 4 వంతుకు సమానమైన పైకం డిపాజిట్ చేయవలెను.

అమ్మకం నిర్వహణాధికారి ఎట్టి నోటీసు లేకుండా పైన పేర్కొన్న ఏ అంశపు అమ్మకమునైన వాయిదా వేయవచ్చును. తనిఖీకై వస్తువులు సివిల్ సప్లయిస్ కమీషనర్ కార్యాలయంలో ప్రతి పని రోజున ఉ॥ 11-00 నుండి 5-00 గం వరకు తెరచియుంచబడును. మరియు అసిస్టెంట్ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేటివ్) తమ తనిఖీని పరిశీలించగలరు. వేలం అమ్మకం పూర్తి వివరములను హైదరాబాద్ కైరతాబాద్ సివిల్ సప్లయిస్ కమీషనర్‌నుండి పని వేళలలో పొందవచ్చును.

డైరెక్టర్ సివిల్ సప్లయిస్ తరపున

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

సికింద్రాబాద్ డివిజన్ కార్యాలయం

నెం. 4118/E(W-5)/65-66/2 తేది. 19-1-1966

1966 సం॥ జనవరి 16, 17 తేదీల పత్రికలలో సి. ఐ. మెటీరియల్స్ మరియు హ్యూమస్‌పైపుల కొరకు ప్రకటింపబడిన యీ కార్యాలయపు 15-1-66 తేదిగల ప్రకటన నెం. 4118/E(W-5)/5-66/1 అనుసరించి టెండర్ ఫారముకొరకు దరఖాస్తులు అందచేయవలసిన తేది. టెండరు డాక్యుమెంట్లు ఇచ్చేతేది. మరియు టెండర్లను అందచేయవలసిన ఆఖరు తేది. ఈ క్రింది విధముగా పొడిగింపబడినవి.

టెండరు ఫారము కొనుగోలు కొరకు ఖరీదుతోసహా దరఖాస్తులు పంపవలసిన ఆఖరు తేది.	టెండరు డాక్యుమెంటు ఇవ్వబడు తేది.	టెండరు డాక్యుమెంటు అందచేయవలసిన ఆఖరు తేది.
21-1-1966	25-1-1966 సా॥ 2-0 గం. నుండి 4-30 గం. లోపు.	27-1-1966 సా॥ 3-00 గం. వరకు మాత్రమే.

సం. లక్ష్మీనారాయణ
ఆడిషనల్, సిటీ ఇంజనీర్.

నూతన నాయకుని ఎన్నిక సంరంభం:

కాంగ్రెసుపార్లమెంటరీ పార్టీ సమావేశం

శ్రీ మురార్జి పేరు శ్రీహనుమంతయ్య, శ్రీమతి ఇందిర పేరు శ్రీనందా ప్రతిపాదన

ఓటింగ్‌కువెళ్లత్తం 526మంది హాజరు

న్యూఢిల్లీ, జనవరి 19

1. శ్రీ. లాల్‌బహద్దర్ శాస్త్రి అనంతరం దేశనాయకత్వాన్ని వహించగల నాయకుని ఎన్నికనిమిత్తం ఈఉదయం పార్లమెంటు భవనం సెంట్రల్ హాలులో సరిగా 11-05లకు కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సమావేశం ప్రారంభమైంది. మొత్తం 551 మంది కాంగ్రెసు సభ్యులకుగాను 526 మంది హాజరయినారు. కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజు అధ్యక్షత వహించారు.

లోకసభలో గల 375 మంది కాంగ్రెసు సభ్యులలో 368 మంది రాజ్యసభలోగల 176 మందిలో 168 మంది నాయకత్వ ఎన్నికలో పేరు పాల్గొన్నారు.

ఎన్నిక ఫలితాన్ని తెలుసుకోడానికి ఆత్రుతతో పార్లమెంటు భవనం వెలుపల వేలాది ప్రజలుగుమిగూడారు. ఎన్నిక ప్రారంభమైన తర్వాత ఆశ్చర్య క్రమంలో తొలుత రాజ్యసభసభ్యులు ఓటు చేశారు.

నాయకత్వానికి పోటీ చేస్తున్న శ్రీమతిఇందిరాగాంధి, శ్రీమురార్జీ దేశాయి ఇరువురూ కూడా తమఓట్లు వేయలేదు. శ్రీమతి ఇందిరాగాంధి ఓటువేయడానికి 11-41 లకు వచ్చారు. ఆమెలేచి వచ్చి శ్రీమురార్జీ వద్దకువెళ్ళి ఒక ముక్కచెప్పి ఎలక్షన్ ఆఫీసర్ల దగ్గరకుపోయి తాను ఓటు వేయడంలేదని పేర్కొనివెళ్ళి తన స్థానములో కూర్చున్నారు.

నామినేషన్

నేడు ఎన్నికలో పాల్గొనేందుకు పోటీచేస్తున్న అభ్యర్థులు ఇద్దరూ- శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ మురార్జీ దేశాయిలు-పార్లమెంటు మందిరంలో ప్రవేశించగానే హస్తధ్వనులు చెలరేగాయి. శ్రీమతి ఇందిరాగాంధి అభ్యర్థి శాస్త్రి కాశ్మీరీ ప్రధాని శ్రీగుల్జారీలాల్ నందా ప్రతిపాదించగా శ్రీ సంజీవరెడ్డి బలపరిచారు. శ్రీమురార్జీ దేశాయి అభ్యర్థి శాస్త్రి మైసూర్‌కు చెందిన శ్రీ కె. హనుమంతయ్య ప్రతిపాదించగా శ్రీ తిజారాం పలివాల్ (రాజస్థాన్) బలపరిచారు. ఈరెండు పేర్లు తప్ప మరేవామినేషనూరాలేదు.

ఓటింగ్ సరిగా 11-30 లకు ప్రారంభమైంది. పూర్తిగావడానికి సరిగా రెండు గంటలు పట్టింది.

చీఫ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ జి. యస్. పాఠక్ బాక్సు బ్యాలెట్ పెట్టెను కాంగ్రెసు అధ్యక్షునికి సమావేశము వారికి చూపించి సీలువేశారు. సమావేశానికిఫొటోగ్రాఫర్లను, వార్తాచిత్రకారులకు కెమెరామన్‌లను రానిచ్చినందుకు తొలుత శ్రీమహావీర్ త్యాగి ఆక్షేపణ తెచ్చారు.

పార్టీ సమావేశం వివరాలు

భారత దేశానికి నూతన నాయకత్వాన్ని గురించిచాలుదినాల క్రితవర్జన భర్జనల అనంతరం ఈవేళ ఉదయము కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. అభిరుచిగల పరకూ కూడా ఏకాభిప్రాయానికి ప్రయత్నాలు జరిగినా విఫలమైన వాతావరణంలో ఉభయ అభ్యర్థుల పక్షాన తీవ్రప్రచారం లాబీలలో సాగుతూనే వచ్చింది.

ఇంత తీవ్రమైన పోటీ భారత దేశ స్వాతంత్ర్యానంతరం జరుగలేదనే తెలుపబడుతున్నది. మామూలుగా రహస్య ఎన్నికలకు అవసరమయ్యే యేర్పాట్లన్నీ జరిగాయి. పార్లమెంటు సెంట్రల్ హాలు వెలుపల పోలింగ్ బూత్‌లు యేర్పరచారు. నేరుగా జరుగుతున్న ఈ పోటీలో ఎవరికెన్నివిన్ ఓట్లు వస్తాయన్న అంచనాలవదంతులు తుదిక్షణంవరకూ కొనసాగాయి.

శ్రీమురార్జీ దేశాయిసరిగా 10-40 లకు పార్లమెంటు భవనానికివిచ్చేశారు. విలేఖరులాయనను పలుకరించగా తాను గెలుస్తాననే విశ్వాసాన్నే వెల్లడించి ఫొటోగ్రాఫర్లకు పోజులిచ్చారు. ఆయన వచ్చిన ఐదునిమిషాలతర్వాత శాస్త్రి ప్రధాని శ్రీనందాతో పాటుగా శ్రీమతి ఇందిరాగాంధి విచ్చేసింది. ఆమెకు పుష్పగుచ్ఛాలిచ్చి వెడ్డాయి. శ్రీమతి సుభద్రాజోషిఆమె కప్పుకున్న శాలువపై రోజాపూవును అలంకరించింది- శ్రీమతి ఇందిరా శ్రీ నందాలు ఫొటోలు తీశారు. విమ్మట శ్రీమతి ఇందిర, శ్రీమురార్జీ దేశాయిలు కలిసి కూడా ఫోజు లిచ్చారు. శ్రీమురార్జీ సరిగా 10-45 లకు సెంట్రల్ హాలు లోకి వెళ్ళినమూలాలా తిరిగి ప్రతి నమస్కారాలు చేస్తూ వచ్చిముందు వరుసలో కూర్చున్నారు. శ్రీమతి ఇందిరాగాంధికూడా ఆమెను వెంటనే వచ్చి అభినందిస్తూ వెళ్ళి నలుగురినీ పలుకరించి వచ్చి శ్రీమురార్జీ దేశాయితో కరచాలనం చేసింది.

సరిగా 11 గంటలకు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీకామరాజు ఇరువురు కార్యదర్శులతో సహా సెంట్రల్ హాలులోకివచ్చారు. శ్రీమురార్జీ దేశాయికి ఇరుప్రక్కలా శ్రీనందా, శ్రీసుబ్రహ్మణ్యం, పార్టీ డిప్యూటీ నాయకులు కూర్చున్నారు. సమావేశం ప్రారంభమయ్యేముందు కెమెరామన్‌ను ఉపసంహరించు కోవలసిందిగా విజ్ఞప్తి చేయబడింది. అఖరుక్షణములోచక్రాల కుర్చీలో విహార్ సభ్యుడు శ్రీ కె. కె. సింగ్‌ను తీసుకువచ్చారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశము సరిగా 11-05లకు ప్రారంభమైంది- కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీకామరాజ్ ముక్తసరిగా తమిళములో ప్రసంగించారు- సెంట్రల్ హాలుకు ఎదురుగావున్న గ్యాలరీల్లో ముఖ్యమంత్రులు, రాష్ట్రాల మంత్రులు, కాంగ్రెసు కార్యవర్గసభ్యులు, ప్రముఖులు, పత్రికా విలేఖరులకు స్థానాలేర్పాటయ్యాయి-

శ్రీ కామరాజ్ లేచి ఇప్పుడు నూతననాయకుని ఎన్నికకోసం సమావేశమయ్యామనీ సరిగా 19నెలలక్రితం ఇదేహాలులో సమావేశమై స్వర్గీయ లాల్‌బహద్దర్ శాస్త్రిని ఎన్నుకున్నామనీ ఆయన కనపాయాలో ప్రకంపనీయముగా దేశాన్ని కదిపివారనీ ఆయన కీర్తిశేషులు కావడముతో ఇప్పుడు తిరిగి నాయకుని ఎన్నిక అవసరమయిందన్నీ పేర్లు ప్రతిపాదించాల్సి వరిగా కోరుతున్నానని అన్నారు.

పిమ్మట శ్రీమురార్జీ, శ్రీ మతి ఇందిరాగాంధీల పేర్లు ప్రతిపాదించబడ్డాయి. సరిగా 11-30కు రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ జి- యస్- పాఠక్ బ్యాలెట్ పత్రాలివ్వడం ప్రారంభించారు- అధ్యక్షత్వంలో తొలుతకాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యదర్శి శ్రీ కె. సి- పంత్ ఓటు వేయడానికి పిలువబడ్డారు- రాజ్యసభ సభ్యులు ముందుఓటువేశారు- వారంతా ఓటు చేయడం 12-15లకు పూర్తిఅయింది. పిమ్మట లోకసభా సభ్యుల ఓటింగ్ ప్రారంభమైంది- ప్రధాని శ్రీ నందా 12-50 లకు తన ఓటువేసివచ్చారు.

ఓటింగ్ సరిగా మధ్యాహ్నము 1-30 లకు ముగిసింది. వెంటనే ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. సీలువేయబడిన బ్యాలెట్ పెట్టెల్ని ప్రక్కగదిలోకి కొంపోయి లెక్కింపు జరిపారు.

హాజరయిన వారి వివరాలు

చరిత్రాత్మకమైన నేటి ఈనాయకత్వ యెన్నికలో అంపయంగావచ్చిన వారందరితోకలిపి మొత్తం 526మంది కాంగ్రెసు ఎం. పి. లు పాల్గొన్నారు. వారిలో 368 మంది (అసలు 375 మందికి) లోకసభ సభ్యులు. 168మంది (అసలు 176 మందికి) రాజ్యసభా సభ్యులు ఉన్నారు. వివరాలు ఇవి: (బ్రాకెట్‌లో ఉన్న సంఖ్య అసలు సభ్యుల మొత్తం సంఖ్య)

రాష్ట్రం	లోకసభ	రాజ్యసభ
యు-పి-	60 (60)	24 (24)
పశ్చిమ బెంగాల్	22 (22)	12 (12)
ఢిల్లీ	5 (5)	3 (3)
కాశ్మీర్	6 (6)	4 (4)
హిమాచల్‌ప్రదేశ్	4 (4)	2 (2)
మణిపూర్	1 (2)	0 (1)
లక్కదీవులు	0 (1)	-
గోవా	1 (1)	-
నేఫా	1 (1)	-
పుదుచ్చేరి	1 (1)	1 (1)
ఒరిస్సా	12 (13)	5 (7)
పంజాబ్	13 (13)	7 (8)
రాజస్థాన్	14 (24)	8 (8)
మద్రాసు	29 (31)	10 (13)
మహారాష్ట్ర	40 (48)	15 (15)
మైసూరు	14 (24)	15 (15)
ఆంధ్ర	31 (33)	14 (14)
అస్సాం	9 (9)	6 (7)
బిహార్	41 (42)	16 (16)
గుజరాత్	16 (16)	10 (10)
కేరళ	6 (6)	3 (4)
మధ్యప్రదేశ్	23 (23)	11 (11)
త్రిపురా	-	1 (1)
నామినేటెడ్	-	2 (4)
మొత్తం	368 (375)	168 (176)

కేంద్ర ఉద్యోగుల కరువు భత్యం హెచ్చింపు

కొత్త ప్రభుత్వం తీసుకునే తొలి చర్య కాగలదు

న్యూఢిల్లీ, జన 19

శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వంలో నర్పడే కొత్త మంత్రివర్గం తీసుకొనే తొలిచర్య కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కరువుభత్యం పెంచడం కాగలదు.

గడచిన 12నెలలలో జీవన వ్యయ సూచిక 165 పాయింట్లు పెరుగడం వల్ల ఈ హెచ్చింపు అవసరమవుతున్నది. ఆర్థికమంత్రి కె.చంద్రచౌధురి ప్రతిపక్ష ఎం-పి-ఎస్-ఎం-బెనర్జీకివ్రాసిన లేఖలో ఈ సమాచారాన్ని తెలిపారు-త్వరలో మంత్రిమండలికి కేంద్రప్రభుత్వ ఉద్యోగుల కరువుభత్యం హెచ్చింపు గూర్చి నోట్ పెట్టబడుతుందని ఈ లేఖలో మాచింపారు. ఈ హెచ్చింపు 1965 డిసెంబర్ నుండి అమలులోనికి రాగలదు-

నాట్య విద్యాలయంలో శిక్షణ తరగతుల ప్రారంభం

హైదరాబాదు, జన 19

ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం అధ్వర్యాన స్థానిక నాట్య విద్యాలయం నిర్వహిస్తున్న నాటక శిక్షణ తరగతులలో అరవకోర్సు రవీంద్రభారతి భవనంలో గత సోమవారం ప్రారంభమయింది-డా॥ శ్రీపాదగోపాలకృష్ణమూర్తి ఈ తరగతులకు ప్రారంభోత్సవంచేస్తూ నటీనటులు నాటక ప్రదర్శన వల్ల పహించవలసిన శ్రద్ధను సోదాహరణంగా వివరించారు-నాటకంఅనేది ప్రధానముగా దర్శకుని భావనకున మైక్య ప్రతిబింబంగావుండాలి- సమర్థుడైనదర్శకుడుఎన్నుకున్న తర్వాత నటబృందమంతా అతని ఆదేశాలను శిరసావహించి తీరాలి- లేకపోయినట్లయితే ప్రదర్శనలో సమగ్రత, సమరూపత లోపిస్తాయి అన్నారు- ఆంధ్ర నాటక రంగ చరిత్రను సంక్షిప్తంగా వివరిస్తూ నటులు సర్వసాధారణంగా రంగంపై చేసే పొరపాట్లను గురించి తెలియచేశారు. నాటక శిక్షణను ఏర్పాటు చేసి క్రమబద్ధంగా తరగతులను నడుపుకున్న నాట్యవిద్యాలయం వారిని అభినందించారాయన-

శ్రీమతిగాంధి ఎన్నికకు మాస్కో వర్గాల హర్షం

మాస్కో, జన 19

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నాయకుని ఎన్నిక జరిగిన కొద్ది క్షణాలలోనే సోవియట్ అధికార వార్తాసంస్థ శ్రీమతి ఇందిరాగాంధి విజయవార్తను విడుదలచేసింది-శ్రీమతి గాంధి మంత్రివర్గ నిర్మాణానికి అనుసరించవలసిన లాంఛనాలనుగూడా టాస్ సోవియట్ పాఠకులకు తెలిపింది-కాంగ్రెస్ అధిక సంఖ్యాకవర్గం శ్రీమతిగాంధి ఎన్నికను బలపరుస్తున్నందున తప్పక గెలుపగలరని సోవియటు వర్గాలు తొలి నుండి విశ్వసిస్తూనే ఉన్నాయి- వీరి ఎన్నికను సోవియటు పత్రికలు వర్గాలు ఆహ్వానించాయి-

వేలము ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అటవిశాఖ

ఇందుమూలమున తెలియజేయునదేమనగా హైద్రాబాద్ ఫారెస్టు డివిజన్‌కు చెందిన పిడిజకులు అమ్మకములాక మిగిలిన కర్రకూపులు తంగెడు చెక్క మొదలగు చిన్నతరహా అటవి సంపదల వార్షిక వేలము 1966వ సంవత్సరమునకుగాను తేది 31 జనవరి 1966 సోమవారము ఉదయము 11-00 గంటలకు అటవిశాఖ ముఖ్య సంరక్షణాధికారి కార్యాలయము సైఫాబాదు హైద్రాబాదు-22 పరణలోగల హైదరాబాదు డివిజను అటవీ శాఖాధికారి కార్యాలయములో జరుగును. ఈ వేలము గురించి వివరమైన వేలపు ప్రకటన జారీచేయనైనది. ఇతర వివరములు అటవీశాఖ డివిజనల్ కార్యాలయము లేక దానికి చెందిన ఫారెస్టు రేంజి కార్యాలయములో తెలుసుకొనవచ్చును.

పి. ఎల్. మారెడ్డి
డివిజనల్ అటవీ శాఖాధికారి
హైదరాబాద్ ఫారెస్టు డివిజన్

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

తేది: 19-1-1966

1966-67 ఆర్థిక సంవత్సరముకొరకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌యొక్క బడ్జెట్ ఎస్టిమేట్స్ గురించి స్టాండింగ్ కమిటీ చేసిన సిఫార్సులను పరిశీలించుటకుగాను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పొడిగింపబడిన సమావేశం చార్మినార్ పాలోని మున్సిపల్ కార్పొరేషన్‌హాలులో 25-1-1966 తేది సా॥ 3-00 గంటలకు జరుగునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

కార్యదర్శి

ఈ రోజు గొప్ప ఆకర్షణీయ చిత్రం

రేపే ఉ॥ 11-45కు గొప్ప విడుదల

అనన్య సామాన్యమైన అత్యద్భుత ప్రణయ గాథాచిత్రం

కిరన్ ప్రొడక్షన్స్:

నీలా ఆకాశ్

(ఈస్ట్‌మన్ కలర్)

నిర్మాత మరియు దర్శకుడు: రాజేంద్రభటియా | సంగీతం: మదన్ మోహన్ | కథ: మోహన్‌కుమార్

తా॥ ధర్మేంద్ర, మాలాసిన్హా, మెహమూద్, కళ్యాణ్, రాజ్ మెహర, సులోచన, పదన్‌పురి.

ప్యాలెస్ హైదరాబాద్ | ప్రకాష్ మంగళ్ హాట్, హై | మినర్వా సికింద్రాబాద్

రేపటి నుండి 28 ఆదివారం వరకు ప్రతిరోజు 4 ఆటలు: ఉ॥ 11-45, 3-00, 6-15, 9-30

మరియు పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్ | లిబర్టి బాంబే | రఘువీర్ చిత్రమందిర్ పర్భణి | అప్సరా బోరంగాబాద్ | న్యూమదన్ గుల్బర్గా | చిత్రలేఖ బీదర్ | విజయటాకీస్ హాన్మకొండ | విజయ లాతూర్

—కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్

రేపే ఉ॥ 11-30 గం. గొప్ప విడుదల

మాయా మూవిటోన్స్:

బీగి రాత్

(ఈస్ట్‌మన్ కలర్)

దర్శకత్వం: కాళీదాస్

సంగీతం: రోషన్

తా॥ అశోక్‌కుమార్, మీనాకుమారి, దిలీప్‌కుమార్, కామినికౌశల్, రాజేంద్రనాథ్, రాజ్ మెహర, ఐ. ఎస్. జోహార్.

దిల్‌షాద్ హైదరాబాద్ | ఆషా హైదరాబాద్ | అజంతా సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 11-30, 3-00, 6-15, 9-30

మరియు మోహన్-బారంగాబాద్

—మూవి టెమ్స్ రిలీజ్

(SCREEN)

రేపే మధ్యాహ్నం 12-30 లకు

గొప్ప విడుదల

ప్రపంచదేశాలలో ప్రతిచోట బాక్సాఫీసు చిత్రంగా ప్రఖ్యాతిగాంచి ప్రథమార్థాయం ఇండియాకు వచ్చుచున్న మహోజ్వల చిత్రం.

ది డ్రమ్స్ ఆఫ్ డెస్టినీ

(ఈస్ట్‌మన్ కలర్)

నిర్మాత, దర్శకుడు: ప్రముఖ వేటగాడు జార్జిమైఖేల్

లిబర్టి (బషీర్‌బాగ్, హైదరాబాద్)

ప్రతిరోజు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో మూడవ వారం నడుస్తున్నది

మరాటా మందిర్ - బొంబాయి

థియేటర్ బుకింగ్ మరియు ప్రదేశాల కొరకు: కృష్ణా ఫిల్మ్స్ 5-3, నాజ్ బిల్డింగ్ బొంబాయి-4తో సంప్రదించండి.

అద్భుత తాకర్షణ

కమల్, రాజేశ్వర్ టాకీసులలో కీ॥ శే॥ లాల్‌బహదూర్ శాస్త్రి అంతిమయాత్రా దృశ్యం పాలం విమానాశ్రయం నుండి జనపథ్‌కు మరియు శాంతివనం స్మశానవాటిక వరకు జరిగిన ఊరేగింపు వార్తా చిత్రపురీల్ ప్రదర్శించబడుచున్నది.

నేడే చూడండి: నేడే చూడండి:

కమల్ హైదరాబాద్ | రాజేశ్వర్ సికింద్రాబాద్ | శ్రీనివాస్ వరంగల్

రోజు 3 ఆటలు: 3-30, 6-00, 9-30

ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్స్: అనిల్ ప్రకాష్ ఎంటర్‌ప్రైజెస్

Edied printed and published by V. Narotham Reddy M.A. for the Golkonda Publications Ltd. Golkonda printing press Hyderabad